genesis Burson-Marsteller
impact www.impactmeasurement.co.in

Date : 21-Aug-2010 Edition : Hyderabad Page No.: 9 Page Name: n.a. Size: 222.76 sq. cm
Sector: FMCG Circulation: 91235 AVE: INR 72397.83 Frequency: Daily
Publication: Andhra Jyothi - Hyderabad Andhra Jyothi Title: 'Spend time with family'
News Monitored for: Frito Lay - Brands

ఆంధ్రజ్యోతి Hyderabad హైదరాబాద్



టీవీ నటి రాగిణీ ఖన్నా

# ఖుషీ ఖుషీగా..

## 'కుటుంబంతో సమయాన్ని వెచ్చించండి'

బిజీ బతుకుల కాలం ఇది. కుటుంబంతో మనసారా సంతోషంగా గడుపటానికి కూడా సమయం చిక్కక సతమతమయ్యే వారు ఎందరో..! ఇలాంటి జీవితాలను దగ్గరగా గమనించినట్టుంది ఫ్రిటోలే ఇండియా. అందుకే ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'కుటుంబంతో సమయాన్ని వెచ్చించండి' అంటూ ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమయాన్ని కుటుంబంతో వెచ్చించగలుగుతారని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రముఖ టెలివిజన్ నటి రాగిణీ ఖన్నా ప్రారంభించారు.

అనంతరం పెప్సీ ఫుడ్స్ మార్కెటింగ్ హెడ్ విదుర్ వ్యాస్ మాట్లాడుతూ ' కుటుంబం అంతా ఒకటిగా ఉండాలనే కాన్సెప్ట్‌తో ఈ ప్రచారం ప్రారంభించాం. ఈ విషయంలో ప్రజల ఆలోచనలకు బహుమతులను అందజేయనున్నాం. తమ కుటుంబంతో తాము ఎలా ఆనందంగా గడపాలనుకుంటున్నారో సరదా ఐడియాలను పంపాల్సి ఉంటుంది. అలా వచ్చిన ఎంట్రీలలో ఎంపికైన వారు కుటుంబంతో సహా డిస్నీలాండ్‌కు ఫ్యామిలీ ట్రిప్‌గా వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. అంతేకాదు.. కోటి రూపాయల విలువైన మెగా బహుమతిని కూడా అందుకునే అవకాశం కల్పిస్తున్నాం. వారి ఐడియాలను 092 123 01234కు ఎస్ఎంఎస్ చేయడం ద్వారా లేదా www.kurkure.co.in వెబ్‌సైట్ ద్వారా పంపవచ్చు' అని అన్నారు.

రాగిణీ ఖన్నా మాట్లాడుతూ 'సీరియల్స్ షూటింగ్‌లో ఉన్న మేం ఇంతగా చెబుతున్నాం కానీ.. మాకే కుటుంబంతో సరదాగా గడిపే అవకాశం చిక్కదు. నేను, నా కుటుంబంతో సరదాగా గడిపే క్షణాలు అంటే... సాయంత్రం వేళలో టీ తాగుతూ గడపటం... ఎప్పుడో కానీ వీలు కాదు..' అని అన్నారు. తాను చేస్తోన్న సీరియల్స్ గురించి చెబుతూ 'ససురాల్ జెండా ఫూల్' సీరియల్ ద్వారా ఇప్పుడు అన్ని కుటుంబాలకూ నేను పరిచయం అయ్యాను'. అని అన్నారు.

-సిటీలైఫ్ ప్రతినిధి



పెప్సీ ఫుడ్స్ మార్కెటింగ్ హెడ్ విదుర్ వ్యాస్, రాగిణీ ఖన్నా



© Andhra Jyothi - Hyderabad Andhra Jyothi www.andhrajyothy.com